www.eenadupratibha.net

# BOARD OF SECONDARY EDUCATION (AP)
## SUMMATIVE ASSESSMENT – I
## TENTH CLASS SOCIAL STUDIES MODEL PAPER
## PAPER - I (TELUGU VERSION)

సమయం: 2 గం.45 ని. | పార్టు – A & B | గరిష్ఠ మార్కులు: 40

సూచన: ప్రశ్నపత్రం (A & B) చదువుకోవడానికి 15 నిమిషాలు, జవాబులు రాయడానికి 2.30 గంటలు కేటాయించారు.

సమయం: 2 గంటలు | పార్టు – A | గరిష్ఠ మార్కులు: 30

### సెక్షన్ – I

సూచనలు: i) కింది నాలుగు ప్రశ్నలకు 1 – 2 వాక్యాల్లో సమాధానాలు రాయండి.

ii) అతిస్వల్ప సమాధాన ప్రశ్నలు.

iii) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. 4 × 1 = 4

1. మానవ జీవితంలో ఆదాయం ఒక్కటే ప్రధానమైందా? ముఖ్యమైన ఇతర అంశాలేవైనా ఉన్నాయా?
2. భూమిపై ఉష్ణోగ్రతలు పెరిగి, ప్రపంచవ్యాప్తంగా మంచుకరిగి పోవడం వల్ల ఎలాంటి నష్టాలు జరుగుతున్నాయి?
3. 'విమానాశ్రయ నగరం' (ఏరోట్రొపోలిస్) అని దేన్ని అంటున్నారు?
4. కింది పటాన్ని పరిశీలించి ప్రశ్నకు జవాబు రాయండి.

గ్రామీణం నుంచి పట్టణానికి అంతరరాష్ట్ర నికరవలస అంచనా, పట్టణ అంతరరాష్ట్ర వలస 2001 – 2011

భారతదేశం



ప్రశ్న: ఏ రాష్ట్రాల్లో వలసలు జరిగాయి?

www.eenadupratibha.net

## సెక్షన్ – II

**సూచనలు: i)** కింది అయిదు ప్రశ్నలకు **4 – 5** వాక్యాల్లో సమాధానాలు రాయండి.

**ii)** స్వల్ప సమాధాన ప్రశ్నలు.

**iii)** ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు. **5 × 2 = 10**

**5.** కింది పట్టికను చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

| ప్రపంచ జనాభా – గతం, భవిష్యత్తు అంచనా (మిలియన్లలో) | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| సంవత్సరం | | | | | | | | | | |
| ప్రాంతం/సంవత్సరం | 1500 | 1600 | 1700 | 1800 | 1900 | 1950 | 1999 | 2012 | 2050 | 2150 |
| ప్రపంచం | 458 | 580 | 682 | 978 | 1,650 | 2,521 | 5,978 | 7,052 | 8,909 | 9,746 |
| ఆఫ్రికా | 86 | 114 | 106 | 107 | 133 | 221 | 767 | 1,052 | 1,766 | 2,308 |
| ఆసియా | 243 | 339 | 436 | 635 | 947 | 1,402 | 3,634 | 4,250 | 5,268 | 5,561 |
| యూరప్ | 84 | 111 | 125 | 203 | 408 | 547 | 729 | 740 | 628 | 517 |
| లాటిన్ అమెరికా, కరేబియన్ | 39 | 10 | 10 | 24 | 74 | 167 | 511 | 603 | 809 | 912 |
| ఉత్తర అమెరికా | 3 | 3 | 2 | 7 | 82 | 172 | 307 | 351 | 392 | 398 |
| ఓషియానియా | 3 | 3 | 3 | 2 | 6 | 13 | 30 | 38 | 46 | 51 |

i) ప్రపంచ జనాభా మొదటిసారి రెట్టింపు అయ్యేందుకు సుమారుగా ఎన్ని శతాబ్దాలు పట్టింది?

ii) అధిక జనాభా వల్ల కలిగే అనర్థాలు ఏవి?

**6.** ఇతర రంగాల కంటే సేవారంగం భిన్నమైంది. ఎందుకు?

**7.** వలస వెళ్లినవారు ఆ ప్రాంతంలో సమస్యలు సృష్టిస్తారా/సమస్యలకు కారణం అవుతారా? మీ అభిప్రాయాలను తెలపండి.

**8.** లింగ నిష్పత్తి చాలా ఎక్కువగా లేదా చాలా తక్కువగా ఉంటే సమాజంపై పడే ప్రభావాలను పేర్కొనండి.

**9.** 2007 – 2008లో భారతదేశంలో షెడ్యూల్డు కులాలు 19%, షెడ్యూల్డు తెగలు 23%, వెనుకబడిన తరగతులు 40%, ఇతరులు 18% మంది కాలానుగుణ వలసలు వెళ్లారు.

పైన పేర్కొన్న అంశాలను 'పై' చార్టు ద్వారా చూపించండి.

## సెక్షన్ – III

**సూచనలు: i)** కిందివాటిలో నాలుగు ప్రశ్నలకు 8 – 10 వాక్యాల్లో సమాధానాలు రాయండి.

**ii)** దీర్ఘ సమాధాన తరహా ప్రశ్నలు.

**iii)** ఈ ప్రశ్నలకు అంతర్గత వెసులుబాటు **(Internal Choice)** ఉంటుంది.

**iv)** ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు. **4 × 4 = 16**

**10.** భారతదేశంలోని భూస్వరూపాలన్నీ వ్యవసాయానికి పనికిరావు. మైదాన ప్రాంతాలు తోడ్పడినంతగా, పీఠభూమి ప్రాంతాలు వ్యవసాయానికి తోడ్పడవు. ఎందుకు?

**(లేదా)**

గ్రామాల నుంచి పట్టణాలకు వలస వచ్చినవారు మురికివాడల్లో నివాసం ఉంటున్నారు. వీరు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఆ సమస్యలను రాసి, వాటికి పరిష్కార మార్గాలను సూచించండి.



www.eenadupratibha.net

**11.** 'మూడు రాష్ట్రాల్లో ప్రవహిస్తున్న తుంగభద్ర నదీ పరీవాహక ప్రాంతం అనేక సవాళ్లను ఎదుర్కొంటుంది'. దీనిపై వ్యాఖ్యానించండి.

**(లేదా)**

ఎవరినోట విన్నా భూమి వేడెక్కిపోతుంది అనేమాటే. దీనివల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. వాతావరణంలో ఎన్నో మార్పులు జరుగుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతుందో మీ అభిప్రాయాలు పేర్కొనండి.

**12.** భారతదేశంలో స్త్రీ, శిశుహత్యలు; భ్రూణహత్యలు ఎక్కువగా జరుగుతున్నాయని గణాంకాలు తెలియజేస్తున్నాయి. ప్రజల్లో ఎందుకు ఈ మార్పులు సంభవిస్తున్నాయి?

**(లేదా)**

అవ్యవస్థీకృత రంగంలోని కార్మికులకు రక్షణ కరువైంది. వారికి ఏ అంశాలపై రక్షణ కల్పించాలని మీరు అనుకుంటున్నారు?

**13.** మీకు ఇచ్చిన భారతదేశపటంలో కిందివాటిని గుర్తించండి.

a) 1. అమరావతి

2. ఉదగమండలంగా పిలిచే ప్రదేశం

3. మేఘాలయ

4. ఉత్తరాఖండ్, సిక్కింల మధ్య ఉన్న పొరుగు దేశం.

**(లేదా)**

b) 1. అగ్ని పర్వతాల విస్ఫోటనం వల్ల భారతదేశంలో ఏర్పడిన ఏదైనా ఒక దీవి.

2. మూడు సముద్రాలు ఉన్న ప్రదేశం

3. $K_2$ శిఖరం

4. ఆంధ్రప్రదేశ్ రాజధానికి దగ్గరలో ఉన్న విమానాశ్రయం.

www.eenadupratibha.net

www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు | పార్టు – B | మొత్తం మార్కులు: 10

## సెక్షన్ – IV

**సూచన: సరైన జవాబును ఎన్నుకుని వాటికి ఎదురుగా ఉన్న బ్రాకెట్‌లో A, B, C, D లలో ఒకదాన్ని రాయండి.**

$20 \times \frac{1}{2} = 10$

**14.** కిందివాటిలో తప్పుగా జత చేసింది. ( )

A) అన్నింటి కంటే ఉత్తరాన ఉన్న పర్వత శ్రేణి – హిమాద్రి

B) రెండు నదుల మధ్య ప్రాంతం – అంతర్వేది

C) దక్కన్ పీఠభూమికి ఉత్తర సరిహద్దు – వింధ్యా పర్వతాలు

D) థార్ ఎడారిలో ఉన్న నది – లూని

**15.** ప్రగతి పట్ల ప్రజల్లో ఉండే భావన ఏది? ( )

A) అందరిదీ ఒకే భావన

B) ప్రతి ఒక్కరి కోరికలు వేర్వేరుగా ఉంటాయి

C) అందరి కోరికలు ఒకే రకంగా ఉంటాయి

D) ఏదీకాదు

**16.** కిందివాటిలో సరైన దాన్ని గుర్తించండి. ( )

i) వేర్వేరు వ్యక్తులకు వేర్వేరు అభివృద్ధి లక్ష్యాలు ఉండవచ్చు

ii) ఒకరికి అభివృద్ధి అయ్యింది మరొకరికి అభివృద్ధి కాకపోవచ్చు

A) రెండూ సరైనవే　　B) రెండూ సరికావు

C) i మాత్రమే సరైంది　　D) ii మాత్రమే సరైంది

**17.** కిందివాటిలో అవ్యవస్థీకృత రంగానికి చెందినవి. ( )

A) బ్యాంకులు　　B) రైల్వేలు

C) ప్రభుత్వ పాఠశాలలు　　D) చిన్నరైతు వ్యవసాయం

**18.** ఐపీసీసీ (అంతర్జాతీయ సంస్థ) దేనికి సంబంధించింది? ( )

A) పోలీసు

B) శీతోష్ణస్థితి మార్పులు

C) వ్యవసాయాభివృద్ధి

D) తీర ప్రాంతాల అభివృద్ధి

**19.** ఎక్కువ ఉష్ణోగ్రతలు ఉండే ప్రాంతాలు.... ( )

A) ధృవ ప్రాంతాలు

B) భూమధ్య రేఖకు దూరంగా ఉండే ప్రాంతాలు

C) భూమధ్య రేఖకు దగ్గరగా ఉండే ప్రాంతాలు

D) తీర ప్రాంతాలు

www.eenadupratibha.net

కింది పట్టికను చదివి 20, 21, 22, 23 ప్రశ్నలకు జవాబులు రాయండి.

| సంప్రదాయ భారతీయ కాలాలు | | |
|---|---|---|
| రుతువులు | తెలుగు నెలలు (చాంద్రమాన సంవత్సరం) | ఇంగ్లిషు నెలలు (సూర్యమాన సంవత్సరం) |
| వసంతం | చైత్రం – వైశాఖం | మార్చి – ఏప్రిల్ |
| గ్రీష్మం | జ్యేష్ఠ – ఆషాడం | మే – జూన్ |
| వర్ష | శ్రావణం – భాద్రపదం | జులై – ఆగస్టు |
| శరత్ | ఆశ్వయుజం – కార్తీకం | సెప్టెంబరు – అక్టోబరు |
| హేమంతం | మార్గశిరం – పుష్యం | నవంబరు – డిసెంబరు |
| శిశిరం | మాఘం – ఫాల్గుణం | జనవరి – ఫిబ్రవరి |

**20.** ఒక్కో రుతువులో ఎన్ని నెలలు ఉంటాయి? ( )

A) 1 B) 2 C) 3 D) 4

**21.** దేని ఆధారంగా రుతువులను విభజించారు? ( )

i) ఉత్తర భారతదేశ ప్రజలు అనుభవించే సాధారణ శీతోష్ణస్థితుల ఆధారంగా

ii) ఉత్తర, మధ్య భారతదేశ ప్రజలు అనుభవించే సాధారణ శీతోష్ణస్థితుల ఆధారంగా

A) i, ii సరైనవి B) i మాత్రమే సరైంది

C) రెండూ సరికావు D) ii మాత్రమే సరైంది

**22.** కిందివాటిలో సరికానిది. ( )

A) సంవత్సరాన్ని ఆరు రుతువులుగా విభజించారు.

B) జులై – ఆగస్టు నెలలను వర్ష రుతువుగా విభజించారు.

C) ఉత్తర భారతదేశానికి, దక్షిణ భారతదేశానికి రుతువుల విభజనలో కొంత తేడా ఉంది.

D) A, B మాత్రమే సరైనవి.

**23.** చల్లటి వాతావరణంతో ఆహ్లాదంగా ఉండే నెలలు ( )

A) నవంబరు నుంచి ఫిబ్రవరి B) నవంబరు, ఫిబ్రవరి

C) జనవరి, ఫిబ్రవరి D) నవంబరు, డిసెంబరు

**24.** 'V' ఆకారపు లోయలు ఏ నదుల్లో బాగా కనిపిస్తాయి. ( )

A) సింధూ, గంగ B) సింధూ, బ్రహ్మపుత్ర C) గంగ, బ్రహ్మపుత్ర D) ఏదీకాదు

**25.** హివారే బజారులోని ముఖ్యమైన నిషేధాలు ( )

A) చెట్లను నరకడం

B) మత్తు పానీయాలు, అధిక సంతానం

C) పశువులను స్వేచ్ఛగా మేయడానికి వదలటం

D) అన్నీ

www.eenadupratibha.net

**26.** భారతదేశంలో మొదటి సంపూర్ణ జనగణన జరిగిన సంవత్సరం. ( )

A) 1881 B) 1872 C) 1947 D) 1950

**27.** భారతదేశంలో పురుషుల కంటే ఎప్పుడూ స్త్రీల సంఖ్య తక్కువగా ఉండటానికి కారణం. ( )

A) స్త్రీల పట్ల వివక్షత

B) పోషకాహారం, శిశు సంరక్షణ విషయంలో బాలికలపై వివక్షత

C) A, B

D) ఆడ పిల్లలు తక్కువగా జన్మించడం

**28.** ఏ వయసు వారిని శ్రామిక జనాభా అంటారు? ( )

A) 10 – 50 సంవత్సరాల వయసు సమూహాన్ని

B) 12 – 59 సంవత్సరాల వయసు ఉన్నవారిని

C) 20 – 60 సంవత్సరాల వారిని

D) 15 – 59 సంవత్సరాల వయసు వారిని

**29.** ఒక మహిళ పునరుత్పత్తి వయసు చివరి వరకు జీవించి ఉండి, ప్రస్తుత తీరు ప్రకారం పిల్లలకు జన్మనిస్తే పుట్టే మొత్తం పిల్లలను ఏమని పిలుస్తారు? ( )

A) జనాభా శాతం B) ఫెర్టిలిటీ శాతం C) జనసాంద్రత D) జనాభా మార్పు

**కింది పటాన్ని పరిశీలించి 30, 31 ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**




**30.** ఖనిజ వనరులు సమృద్ధిగా ఉన్న పీఠభూమి. ( )

A) దక్కన్ పీఠభూమి B) మాళ్వా పీఠభూమి

C) చోటానాగపూర్ పీఠభూమి D) అన్నీ

**31.** దక్కన్ పీఠభూమిలో ఉన్న నగరం. ( )

A) ఢిల్లీ B) అజ్మీర్ C) ముంబయి D) హైదరాబాద్

www.eenadupratibha.net

**32.** వలస వెళ్లిన వారిగా గుర్తించేందుకు ప్రామాణికం. ( )

A) ఒక వ్యక్తి పుట్టిన ప్రదేశం

B) ఇంతకుముందు నివాసం ఉన్న స్థలం

C) ఒక వ్యక్తి ఆరు నెలలు లేదా అంతకుమించి ఎక్కువ కాలం పాటు ఉన్న ప్రదేశం

D) అన్నీ

**33.** పశ్చిమాసియాకు వలస వెళ్తున్న కార్మికుల్లో అయిదుగురు వ్యక్తుల్లో ముగ్గురు ఏ రాష్ట్రాలకు చెందినవారు? ( )

A) కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్

B) కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్

C) కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్

D) కేరళ, కర్ణాటక, తమిళనాడు

www.eenadupratibha.net
www.eenadupratibha.net

# జవాబులు

## పార్టు – A

## సెక్షన్ – I

**1. మానవ జీవితంలో ఆదాయం ఒక్కటే ప్రధానమైందా? ముఖ్యమైన ఇతర అంశాలేమైనా ఉన్నాయా?**

జ: మానవ జీవితంలో ఆదాయం ఒక్కటే ప్రధానమైంది కాదు. ఇతర అంశాలు కూడా ఉన్నాయి. సమానత్వం, స్వేచ్ఛ, భద్రత, ఇతరుల నుంచి స్నేహాన్ని, గౌరవాన్ని, అభిమానాన్ని పొందడం లాంటివి ఇతర అంశాలు.

**2. భూమిపై ఉష్ణోగ్రతలు పెరిగి, ప్రపంచవ్యాప్తంగా మంచుకరిగి పోవడం వల్ల ఎలాంటి నష్టాలు జరుగుతున్నాయి?**

జ: ★ వచ్చే శతాబ్దం ఆరంభం నాటికి సముద్రమట్టం ఒక మీటరు పెరుగుతుంది.

★ మన తీరప్రాంతాలు చాలా వరకు దీనివల్ల ప్రభావితం అవుతాయి.

★ కోట్లాది మంది తమ జీవనోపాధిని కోల్పోతారు.

**3. 'విమానాశ్రయ నగరం' (ఏరోట్రొ పోలిస్) అని దేన్ని అంటున్నారు?**

జ: భారతదేశంతో పాటు అనేక దేశాల్లో కొత్తరకపు నివాసప్రాంతాలు ఏర్పడుతున్నాయి. ఈ నివాసప్రాంతాలు పెద్ద విమానాశ్రయాల చుట్టూ అభివృద్ధి చెందుతున్నాయి. అందుకే వీటిని విమానాశ్రయ నగరాలు (ఏరోట్రొ పోలిస్) అంటున్నారు.

**4. కింది పటాన్ని పరిశీలించి ప్రశ్నకు జవాబు రాయండి.**

**గ్రామీణం నుంచి పట్టణానికి అంతరరాష్ట్ర నికరవలస అంచనా, పట్టణ అంతరరాష్ట్ర వలస 2001 – 2011**

**భారతదేశం**



ప్రశ్న: **ఏ రాష్ట్రాల్లో వలసలు జరిగాయి?**

జ: ఉత్తరాఖండ్, ఢిల్లీ, ఉత్తర్ ప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో వలసలు జరుగుతున్నాయి.

## సెక్షన్ – II

**5. కింది పట్టికను చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

| ప్రపంచ జనాభా – గతం, భవిష్యత్తు అంచనా (మిలియన్లలో) | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | సంవత్సరం | | | | | | | | | |
| ప్రాంతం/సంవత్సరం | 1500 | 1600 | 1700 | 1800 | 1900 | 1950 | 1999 | 2012 | 2050 | 2150 |
| ప్రపంచం | 458 | 580 | 682 | 978 | 1,650 | 2,521 | 5,978 | 7,052 | 8,909 | 9,746 |
| ఆఫ్రికా | 86 | 114 | 106 | 107 | 133 | 221 | 767 | 1,052 | 1,766 | 2,308 |
| ఆసియా | 243 | 339 | 436 | 635 | 947 | 1,402 | 3,634 | 4,250 | 5,268 | 5,561 |
| యూరప్ | 84 | 111 | 125 | 203 | 408 | 547 | 729 | 740 | 628 | 517 |
| లాటిన్ అమెరికా, కరేబియన్ | 39 | 10 | 10 | 24 | 74 | 167 | 511 | 603 | 809 | 912 |
| ఉత్తర అమెరికా | 3 | 3 | 2 | 7 | 82 | 172 | 307 | 351 | 392 | 398 |
| ఓషియానియా | 3 | 3 | 3 | 2 | 6 | 13 | 30 | 38 | 46 | 51 |

**i) ప్రపంచ జనాభా మొదటిసారి రెట్టింపు అయ్యేందుకు సుమారు ఎన్ని శతాబ్దాలు పట్టింది?**

జ: ప్రపంచ జనాభా మొదటిసారి రెట్టింపు అయ్యేందుకు సుమారు మూడు శతాబ్దాలు పట్టింది.

**ii) అధిక జనాభా వల్ల కలిగే అనర్థాలు ఏవి?**

జ: ఆహార సమస్య, నిరుద్యోగం ప్రబలుతుంది. తగినంత గృహవసతి, విద్య, వైద్యసేవలు ఉండవు.

**6. ఇతరరంగాల కంటే సేవారంగం భిన్నమైంది. ఎందుకు?**

జ: తృతీయ రంగాన్నే 'సేవారంగం' అని కూడా అంటారు. వ్యవసాయ, పరిశ్రమ రంగాల కంటే 'సేవారంగం' భిన్నమైంది. ఎందుకంటే..

★ గత 50 సంవత్సరాల్లో అభివృద్ధి చెందిన దేశాల్లో సేవారంగానికి లభించే ప్రాధాన్యం మారుతూ వస్తోంది.

★ మిగతా రెండు రంగాల కంటే ఇది అతిపెద్ద రంగంగా అభివృద్ధి చెందుతోంది.

★ మొత్తం ఉత్పత్తిలో సేవారంగం ప్రముఖ స్థానంలో ఉంది.

★ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయ, పరిశ్రమల రంగాలు పుష్టినిస్తే సేవారంగం దాన్ని ఆధునికీకరిస్తుంది.

★ పని చేసేవారిలో ఇప్పుడు ఎక్కువ మంది సేవా రంగంలో ఉపాధి పొందుతున్నారు.

**7. వలస వెళ్లినవారు ఆ ప్రాంతంలో సమస్యలు సృష్టిస్తారా / సమస్యలకు కారణం అవుతారా? మీ అభిప్రాయాలు తెలపండి.**

జ: సర్వ సాధారణంగా వలస వెళ్లినవారు ఆ ప్రాంతాల్లో సమస్యలు సృష్టించరు.

★ సమస్యలకు కారణం కూడా అవ్వరు.

★ వీరు కేవలం ఉపాధి కోసం వలస వెళ్లినవారు. కాబట్టి వీరి వల్ల ఇబ్బందులు ఉండవు.

★ ఒక్కోసారి వారు ఇబ్బందులు పడతారు. ప్రభుత్వానికి సమస్యగా తయారవుతారు.

★ సరైన సదుపాయాలు లేక వలసవెళ్లిన వారు కష్టాలకు గురవుతారు.

★ వలసదారులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు అందించలేకపోవడం వల్ల వీరు ప్రభుత్వానికి సమస్యగా ఉంటారు.

www.eenadupratibha.net

**8.** లింగ నిష్పత్తి చాలా ఎక్కువగా లేదా చాలా తక్కువగా ఉంటే సమాజంపై పడే ప్రభావాలను పేర్కొనండి.

**జ:** లింగ నిష్పత్తి చాలా ఎక్కువగా లేదా చాలా తక్కువగా ఉంటే అది సమాజంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది.

★ దీనిలోని అసమానతలు జనన రేటును ప్రభావితం చేస్తాయి.

★ స్త్రీల సంఖ్య తక్కువైతే పురుషులకు వివాహ సమస్యలు ఏర్పడతాయి.

★ స్త్రీల సంఖ్య పెరిగితే, ఇప్పటికే దుర్భరంగా ఉన్న మహిళల పరిస్థితి మరీ దారుణంగా మారే అవకాశం ఉంది.

★ నేర చరిత్రను పెంచుతుంది.

★ ఈ నిష్పత్తి సంపద, అధికార హోదా, ప్రభుత్వాలపై ప్రభావం చూపుతుంది.

**9.** **2007 – 08లో భారతదేశంలో షెడ్యూల్డు కులాలు 19%, షెడ్యూల్డు తెగలు 23%, వెనుకబడిన తరగతులు 40%, ఇతరులు 18% మంది కాలానుగుణ వలసలు వెళ్లారు. పైన పేర్కొన్న అంశాలను 'పై' చార్టు ద్వారా చూపించండి.**

**జ:** **2007 – 2008లో భారతదేశంలో కాలానుగుణ వలసదారుల నేపథ్యం**




## సెక్షన్ – III

**10.** **భారతదేశంలోని భూస్వరూపాలన్నీ వ్యవసాయానికి పనికిరావు. మైదాన ప్రాంతాలు తోడ్పడినంతగా, పీఠభూమి ప్రాంతాలు వ్యవసాయానికి తోడ్పడవు. ఎందుకు? తెలియజేయండి.**

**జ:** హిమాలయ నదులైన గంగా, సింధూ, బ్రహ్మపుత్ర వాటి ఉపనదుల వల్ల విశాల ఉత్తరమైదానం ఏర్పడింది. హిమాలయాల నుంచి వచ్చే ఈ నదులు తెచ్చిన రకరకాల ఒండ్రుమట్టి వల్ల ఇది క్రమేపీ పూడుకుంటూ వచ్చింది. అందువల్ల ఇక్కడి నేలలు అధిక భూసారంతో ఉండి, ఎక్కువ దిగుబడిని ఇస్తాయి.

★ పీఠభూమి ప్రాంతాలు అగ్నిపర్వత శిలలతో ఏర్పడ్డాయి. ఇవి ఉత్తరమైదాన ప్రాంతాలు ఉన్నంత సారవంతంగా ఉండవు.

★ ఉత్తరమైదాన ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు. ఇవి ఎప్పుడూ ప్రవహిస్తూనే ఉంటాయి.

★ దక్కన్ పీఠభూమి ప్రాంతంలో ప్రవహించే నదులు జీవనదులు కావు. ఇక్కడ రెండో పంట సాగునీటి కోసం చెరువులు, బోరుబావులపై ఆధారపడాల్సి వస్తుంది.

★ మైదాన ప్రాంతాల్లో ఉన్న సౌకర్యాలు పీఠభూమి ప్రాంతాల్లో ఉండవు. నివాస ప్రాంతాలకు, రవాణా సౌకర్యాలకు మైదాన ప్రాంతాలు అనుకూలంగా ఉంటాయి.

★ అందువల్ల భారతదేశంలో మైదాన ప్రాంతాలు తోడ్పడినంతగా, పీఠభూమి ప్రాంతాలు వ్యవసాయానికి తోడ్పడవు.

**(లేదా)**

ప్ర: **గ్రామాల నుంచి పట్టణాలకు వలస వచ్చినవారు మురికి వాడల్లో నివాసం ఉంటున్నారు. వీరు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఆ సమస్యలను రాసి, వాటికి పరిష్కార మార్గాలను సూచించండి.**

**జ:** ఉపాధిలో తగినంత ఆదాయం లేకపోవడం వల్ల ప్రజలు గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి అనేక మంది పట్టణాలకు రావడం వల్ల అక్కడ మురికి వాడలు బాగా పెరుగుతున్నాయి. వాటివల్ల, ఇతర కారణాల వల్ల అనేక సమస్యలు ఏర్పడుతున్నాయి.

www.eenadupratibha.net

**సమస్యలు:**

★ చాలా మంది ప్రజలు తగినంత చోటులేక చిన్న గుడారాల్లో నివాసం ఉంటున్నారు.

★ సరైన పారిశుద్ధ్యం ఉండదు. నివసించే ప్రాంతం చుట్టూ మురికినీరు ఉండటం వల్ల దుర్వాసనతో ఇబ్బంది పడతారు.

★ తాగునీటి కొరత ఏర్పడుతుంది. ఒక్కోసారి తాగునీరు కలుషితమయ్యే ప్రమాదం ఉంది.

★ మౌళిక సదుపాయాలు లేక ప్రజల్లో అసహనం పెరిగి తరచూ ఘర్షణలు తలెత్తుతాయి.

**పరిష్కార మార్గాలు:**

★ మురికి వాడల్లో నివసించే గృహాలపై నియంత్రణ ఉండాలి.

★ ప్రభుత్వం చొరవ తీసుకుని అనుకూలమైన ప్రాంతాల్లో అక్కడి ప్రజలకు స్థలాలు లేదా గృహాలను కేటాయించాలి.

★ రవాణా వ్యవస్థపై దృష్టిపెట్టాలి.

★ శుద్ధి చేసిన తాగునీటిని అందించాలి.

**11. మూడు రాష్ట్రాల్లో ప్రవహిస్తున్న తుంగభద్ర నదీ పరీవాహక ప్రాంతం అనేక సవాళ్లను ఎదుర్కొంటుంది. దీనిపై వ్యాఖ్యానించండి.**

జ: తుంగభద్ర నది కృష్ణానదికి ఉపనది. ఈ నదీజలాలను కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు పంచుకుంటున్నాయి. దీని మొత్తం పరివాహక ప్రాంతం 71,417 చదరపు కిలోమీటర్లు కాగా ఇందులో 57,671 చదరపు కిలోమీటర్లు కర్ణాటకలో ఉంది.

**ఎదుర్కొంటున్న సవాళ్లు:**

★ గత కొద్ది దశాబ్దాల నుంచి తుంగభద్ర ఆనకట్ట నీటినిల్వ సామర్థ్యం తగ్గడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయి.

★ ఈ నదీ పరీవాహక ప్రాంతంలో జనాభా పెరగడం, పారిశ్రామికీకరణ అభివృద్ధి చెందటంతో సరిపడేంత నీరు అందడం లేదు.

★ గనుల తవ్వకం, దుమ్ము, నేల కోత, వ్యర్థ పదార్థాల వల్ల రిజర్వాయరు మేటవేసి నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోతుంది.

★ పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యం బాగా పెరిగింది.

★ ఇనుప ఖనిజం తవ్వకంలో సరైన ప్రామాణికాలు పాటించడం లేదు.

★ కుద్రేముఖ్‌లో ఇనుప ఖనిజం, శాండూర్ వద్ద మాంగనీస్ తవ్వకాల వల్ల పరీవాహక ప్రాంతంలో నేలకోత ఎక్కువైంది.

★ దీని వల్ల సంప్రదాయ చెరువులు, చిన్న జలాశయాలు, తంగభద్ర జలాశయం పూడికకు గురవుతున్నాయి.

★ తక్కువగా లభించే నీటివనరులను సక్రమంగా వినియోగించుకోలేక పోతున్నారు.

★ రాష్ట్రాల మధ్య నీటివనరుల పంపకానికి సరైన ప్రణాళికలు లేకపోవడం వల్ల అంతరరాష్ట్ర వివాదాలు వస్తున్నాయి.

ప్ర: **ఎవరినోట విన్నా భూమి వేడెక్కిపోతుంది అనేమాటే. దీని వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. వాతావరణంలో ఎన్నో మార్పులు జరుగుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతుందో మీ అభిప్రాయం పేర్కొనండి.**

జ: ఇంతకుముందు భూమి వేడెక్కడానికి లేదా చల్లబడటానికి చాలా సమయం పట్టేది. దీని వల్ల భూమి మీద ప్రాణులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మారడానికి సమయం దొరికేది. ఇప్పుడు భూమి చాలా తొందరగా వేడెక్కుతోంది. ఇలా ఎందుకు జరుగుతుందో చూద్దాం..

**గ్లోబల్‌వార్మింగ్:** నీటి ఆవిరి, కార్బన్ డై ఆక్సైడ్, మీథేన్ లాంటి వాయువులను 'గ్రీన్‌హౌస్ (హరిత గృహ) వాయువులు' అంటారు.

★ ఇవి ప్రకృతి సహజంగా విడుదలైనప్పుడు భూమిపై ఉష్ణోగ్రతలను నియంత్రిస్తాయి. అలా కాకుండా శిలాజ ఇంధనాలు (ఉదా: పెట్రో ఉత్పత్తులు) అధికంగా ఉపయోగించడం వల్ల, అవసరానికి మించి అధిక మొత్తంలో గ్రీన్‌హౌస్ వాయువులు విడుదలవుతాయి. ఇవి భూగోళంపై ఉష్ణోగ్రతలను విపరీతంగా పెంచుతాయి. గ్రీన్‌హౌస్ వాయువుల వల్ల ఓజోన్‌పొర దెబ్బతింటుంది. దీంతో ఉష్ణోగ్రత రోజు రోజుకీ పెరిగిపోతుంది. దీన్నే 'గ్లోబల్‌వార్మింగ్' అంటారు.

**కారణాలు:** పారిశ్రామిక విప్లవం తర్వాత భూమి వేడెక్కడానికి కారకులు మానవులే. వీరి తప్పిదాల వల్లే ఇలా జరుగుతుంది.

★ అడవులను నరికివేయడం, పారిశ్రామిక కాలుష్యాన్ని పెంచడం, అధిక శిలాజ ఇంధనాలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్ల వాడకం ఎక్కువ కావడం, జనాభా పెరిగిపోవడం తదితర మానవచర్యల వల్ల భూగోళం వేడెక్కిపోతోంది.

**ఇలా తగ్గిదాం:** మండించే ఇంధనాల వాడకం తగ్గించాలి. అడవుల నరికివేత ఆపేయాలి. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి. ఇంధన వాహనాల వాడకం తగ్గించి తక్కువ దూరాల కోసం సైకిళ్లను వినియోగించాలి.

**12. భారతదేశంలో స్త్రీ, శిశు హత్యలు, భ్రూణహత్యలు ఎక్కువగా జరుగుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. ప్రజల్లో ఈ మార్పులు ఎందుకు సంభవిస్తున్నాయి?**

జ: భారతదేశంలో ప్రతీ వందమంది మగ పిల్లలకు, 103 మంది ఆడపిల్లలు పుడుతున్నారు. కానీ మగపిల్లల కంటే ఎక్కువ సంఖ్యలో ఆడపిల్లలు మృతిచెందుతున్నారు. 0 – 5 ఏళ్ల వయసు ఉన్న పిల్లల్లో మగపిల్లల సంఖ్య కంటే ఆడపిల్లల సంఖ్య చాలా తక్కువగా ఉందని జనాభాలెక్కలు చెబుతున్నాయి. పెద్దైన తర్వాత కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుంది. ఇలా జరగడానికి కారణాలను కింది విధంగా చెప్పవచ్చు.

★ మగపిల్లాడే కావాలని తల్లిదండ్రులు కోరుకోవడం ప్రధాన కారణం.

★ పుత్రుడు పుట్టాలనే కోరికతో, తల్లిదండ్రులు ముందుగానే లింగనిర్ధారణ పరీక్షలు చేయించి గర్భంలో ఉన్నది ఏ శిశువో తెలుసుకుని, ఆడబిడ్డ అయితే భ్రూణహత్యకు పాల్పడుతున్నారు.

★ అనేక కుటుంబాలు ఆడపిల్లలను భారంగా భావించి ఈ దారుణానికి ఒడిగడుతున్నాయి.

★ వరకట్న వేధింపులకు కొందరు ఆడపడుచులు ప్రాణాలు కోల్పోతున్నారు.

★ మగపిల్లలకు ఇస్తున్న ప్రాధాన్యం ఆడపిల్లలకు ఇవ్వకపోవడం వల్ల కూడా ఆడపిల్లల మరణశాతం పెరుగుతుంది.

★ వైద్యం విషయంలో కూడా స్త్రీ, పురుష వివక్ష స్త్రీల మరణానికి దారితీస్తోంది.

★ మగ పిల్లలకు ఇచ్చే సంరక్షణ, శ్రద్ధలతో పోలిస్తే ఆడపిల్లల ఆరోగ్యం, జబ్బుల గురించి పట్టించుకోకపోవడం, అనేక నిశబ్ద హింసల వల్ల ఇలా జరుగుతుంది.

★ ఈ వివక్ష పెద్దైన తర్వాత కూడా కొనసాగడం వల్ల, మగ పిల్లల కంటే ఆడపిల్లలు ఎక్కువ మంది జన్మిస్తున్నా వారి సంఖ్య తగ్గుతుంది.

**(లేదా)**

ప్ర. **అవ్యవస్థీకృత రంగంలోని కార్మికులకు రక్షణ కరువైంది. వారికి ఏ అంశాలపై రక్షణ కల్పించాలని నీవు అనుకుంటున్నావు?**

జ: అవ్యవస్థీకృత రంగంలో ఉద్యోగులకు జీతాలు తక్కువ. ఈ రంగంలో చిన్న సంస్థలు అక్కడక్కడా ఉంటాయి. ఇవి సాధారణంగా ప్రభుత్వ నియంత్రణలో ఉండవు. నియమనిబంధనలు ఉంటాయి. కానీ వీటిని అనుసరించరు. కాబట్టి అవ్యవస్థీకృత రంగంలోని కార్మికులకు కూలీ, భద్రత, వైద్యం తదితర విషయాల్లో రక్షణ కల్పించాలని నేను అనుకుంటున్నాను.

**కూలీ:** అవ్యవస్థీకృత రంగంలోని కార్మికులకు పని ఎక్కువ. జీతం తక్కువ. ఆర్జిత సెలవు, సెలవులు, అనారోగ్య సెలవులు వంటివి ఉండవు.

★ వ్యవసాయ కూలీలు, భవన నిర్మాణ కూలీల్లో అధిక శాతం చాలా తక్కువ వేతనానికే పని చేస్తున్నారు.

★ ఈ కార్మికుల జీవన ప్రమాణం మెరుగై, కొనుగోలు శక్తి పెరగడంతో పాటు ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధించాలంటే వీరికి రక్షణ అవసరం.

**భద్రత:** అవ్యవస్థీకృత రంగంలోని కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండదు.

★ ఏ కారణం లేకుండానే యాజమాన్యం ఉద్యోగస్థులను పని నుంచి తొలగించవచ్చు.

★ మరింత పనితో పాటు ఇందులోని కార్మికులకు రక్షణ, మద్దతు అవసరం.

**వైద్యం:** ఈ రంగంలోని కార్మికులకు వైద్య ప్రయోజనాలు లభించవు.

అనారోగ్యం పాలైతే వారి కుటుంబ జీవనం దుర్భరంగా ఉంటుంది. కాబట్టి కచ్చితంగా వీరికి జీవిత బీమా, ఆరోగ్య బీమా మొదలైన సౌకర్యాలు కల్పించాలి.

www.eenadupratibha.net

**13.** మీకు ఇచ్చిన భారతదేశపటంలో కిందివాటిని గుర్తించండి.

**a)** 1. అమరావతి

2. ఉదగమండలంగా పిలిచే ప్రదేశం

3. మేఘాలయ

4. ఉత్తరాఖండ్, సిక్కింల మధ్య ఉన్న పొరుగుదేశం.

**జ:**




www.eenadupratibha.net

(లేదా)

**b)** 1. అగ్ని పర్వతాల విస్ఫోటనం వల్ల భారతదేశంలో ఏర్పడిన ఏదైనా ఒక దీవి.

2. మూడు సముద్రాలు ఉన్న ప్రదేశం

3. $K_2$ శిఖరం

4. ఆంధ్రప్రదేశ్ రాజధానికి దగ్గరలో ఉన్న విమానాశ్రయం.

జ:




**పార్టు – B సమాధానాలు**

14-C; 15-B; 16-A; 17-D; 18-B; 19-C; 20-B; 21-D; 22-D; 23-A; 24-B; 25-D; 26-A; 27-C; 28-D; 29-B; 30-C; 31-D; 32-D; 33-A.

రచయిత: బొమ్మిడి నారాయణరావు